నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు


శుక్రవారం 31, మే 2024 పేజీలు: 04



## జూన్ 3నుంచి 19 వరకు
# బడిబాట
### విజయవంతం చేయాలి: కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-మే 30: జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్‌లో గురువారం బడి బాట కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టొప్పోతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచేందుకు విద్యా సంవత్సరం ప్రారంభంలో జూన్ 03 నుండి 19వరకు బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు సంబంధిత శాఖల అధికారులతో దిశ నిర్దేశం చేశారు. రానున్న విద్యా సంవత్సరంలో ఉన్న మిగతా 2లో..






# పొగాకు పరిశ్రమ జోక్యం నుంచి పిల్లలను రక్షించాలి

- జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి డాక్టర్ కళావతి బాయీ

మహబూబాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 30: పొగాకు పరిశ్రమ జోక్యం నుండి పిల్లలను రక్షించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కళావతి బాయి అన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం డబ్ల్యూఎంటీడిని ప్రతి సంవత్సరం మే 31న జరుపుకుంటామని, ప్రపంచ ఆరోగ్య సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశ్యం పొగాకు వాడకం వల్ల కలిగే ప్రమాదాల గురించి ప్రజలలో అవగాహన కల్పించడం, పొగాకు నియంత్రణ విధానంలో మార్పుల చేయడం కోసం పొగాకు నియంత్రణను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకొని ఆరోగ్యం ఆరోగ్యకరమైన జీవనం భవిష్యత్తు తరాలను రక్షించడానికి దోహదం చేయాలనే ఉద్దేశంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ యొక్క సభ్య దేశాలు 1987లో ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవాన్ని ఏర్పాటు చేశాయని పేర్కొన్నారు. ఒక దేశం యొక్క మిగతా 2లో..

## కడుకుంట్లలో తీరిన మంచినీటి సమస్య

- రెండు బోర్లు వేయించిన ఎమ్మెల్యే మేఘూరెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్: వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామంలో గత కొంతకాలంగా ఏర్పడిన మంచినీటి సమస్య తీరిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి కిరణ్ యాదవ్ తెలిపారు. ఈ ఏడాది మిగతా 2లో..



## కనుచూపు లేనివారికి దేవుడయ్యాడు

- కంటి సమస్య ఉన్న వారికి ఉచితంగా అద్దాల పంపిణీ
- అనూష ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ అధినేత జలంధర్ రెడ్డి దంపతుల చేతుల మీదుగా పంపిణీ

➤ వివరాలు 02లో..



# పొగాకు పరిశ్రమ జోక్యం నుండి పిల్లలను రక్షించాలి

(మొదటిపేజీ తరువాయి..)

పొగాకు సంబంధించిన ప్రస్తుత భవిష్యత్తు స్థితిని చర్చించడానికి కూడా గురువారం ఒక ప్రత్యేకత గా ఉపయోగించబడుతుంది. ఉదాహరణకు పొగాకు వినియోగంలో భారతదేశం 275 మిలియన్ల పొగాకు వినియోగదారులతో ప్రపంచంలో అత్యధిక స్థాయిలో ఉంది అని దేశంలో విస్తృతంగా వ్యాపిస్తున్న వ్యసనాన్ని అరికట్టేందుకు భారత ప్రభుత్వం ధూమపాన విరమణ హెల్ప్‌లైన్‌ను కూడా ప్రారంభించింది అని తెలిపారు. పొగాకు వినియోగించడం వలన మరణాలకు ప్రధాన కారణమని దాని వినియోగదారులలో సగం మందిని అకాలంగా చంపేస్తుందని, కాని అసంక్రమిత వ్యాధులైన హృదయ సంబంధ వ్యాధులు, క్యాన్సర్, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు, మధుమేహం ఇతరములు 30 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న పెద్దలలో మొత్తం ఎన్‌సిడిల మరణాలలో 14% పొగాకు కారణంగా ఉంటున్నాయి. ఈ దృష్ట్యా ప్రతి సంవత్సరం మే 31వ తేదీని ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ పొగాకు వ్యతిరేక దినంగా పాటిస్తున్నారు. ఈ సంవత్సరం ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం థీమ్ "పొగాకు పరిశ్రమ జోక్యం నుండి పిల్లలను రక్షించడం". అని తెలిపారు. పొగాకును ఉపయోగించడం వలన ప్రపంచవ్యాప్తంగా దాని వినియోగదారులలో సగం మందిని చంపుతుంది, దీని ఫలితంగా ప్రతి సంవత్సరం 8 మిలియన్లకు పైగా మరణాలు సంభవిస్తున్నాయి. 7మిలియన్లకు పైగా మరణాలు నేరుగా పొగాకు వాడకం వల్ల సంభవిస్తున్నాయి. అయితే దాదాపు 1.2 మిలియన్ మరణాలు ధూమపానం చేయనివారు సెకండ్ హ్యాండ్ పొగకు గురికావడం వల్ల సంభవిస్తాయి. 80% పొగాకు వినియోగదారులు తక్కువ మధ్య-




ఆదాయ దేశాలలో నివసిస్తున్నారు, ఇక్కడ పొగాకు సంబంధిత అనారోగ్యం మరణాల భారం ఎక్కువగా ఉంటుంది.

అన్ని రకాల పొగాకులు ఆరోగ్యానికి హానికరం సిగరెట్, ధూమపానం అనేది ప్రపంచవ్యాప్తంగా పొగాకు వాడకం యొక్క అత్యంత సాధారణ రూపం, అయితే వాటర్ పైప్ పొగాకు పొగలేని పొగాకు వంటి ఇతర ఉత్పత్తులు కూడా ఆరోగ్య ప్రమాదాలకు దోహదం చేస్తాయి. ఈ నేపథ్యంలో జిల్లాలో ఈ క్రింది కార్యకలాపాలు నిర్వహించడానికి ప్రణాళిక చేసి జిల్లా లోని అన్నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులను ఆదేశించడం జరిగినది. జిల్లాలో సమన్వయ సమావేశాల నిర్వహణ, అవగాహన కార్యక్రమాలు చేపట్టడం. పోలీసు శాఖతో సమన్వయంతో సిఓటీపిఎ (సిగరెట్ అండ్ అదర్ టోబాకో ప్రొడక్ట్ ఆక్ట్ ) 2003 అమలు కోసం ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టడం , సెక్షన్ 4 (బహిరంగ ప్రదేశాలలో ధూమపాన నిషేధం) మరియు సెక్షన్ 6 (విద్యా సంస్థ నుండి 100 గజాలలోపు అమ్మకాలను నిషేధించడం %a% పొగాకు ఉత్పత్తులను అమ్మడం నిషేధం) 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న వ్యక్తులు చట్టం యొక్క సెక్షన్ 7 (చట్టబద్ధమైన చిత్ర హెచ్చరికలు లేకుండా పొగాకు ఉత్పత్తుల అమ్మకాలపై నిషేధం) చేయడం. పొగాకు ఉత్పత్తులపై హెచ్చరికలు పొగాకు వాడకం వల్ల కలిగే నష్టాల గురించిన అవగాహనను గణనీయంగా పెంచుతాయి. పొగాకు మహమ్మారిని సమర్థవంతంగా పర్యవేక్షించడానికి పాలసీ అమలును తెలియజేయడానికి నిఘా చాలా కీలకం. పొగాకు పైన పన్నులు వేయడం అనేది అభినందనీయమైనది అయితే వాటి అమలు ప్రపంచవ్యాప్తంగా మారుతూ ఉంటుంది. ఆరోగ్య విద్యా కార్యక్రమాలు, ప్రచారాలు కమ్యూనిటీ ఔట్రీచ్ ద్వారా పొగాకు వాడకం వల్ల కలిగే ఆరోగ్య ప్రమాదాలను గురించి సమాచారాన్ని ప్రజాలలోకి విరివిగా తీసుకెళ్లవలిసిన ఆవశ్యకత చాలావుంది. పొగాకు ఉత్పత్తులను మానివేయాలనుకునే పొగాకు వినియోగదారులకు కౌన్సెలింగ్, హెల్ప్ లైన్‌లు అవగాహన కార్యక్రమములు నిర్వహించాలి. అవగాహన పెంచడానికి పొగాకు రహిత జీవనశైలిని ప్రోత్సహించడానికి పాఠశాలలు, కార్యాలయాలు కమ్యూనిటీ సంస్థలతో కలిసి పని చేయాలి. పొగాకు రహిత భవిష్యత్తును సృష్టించడంలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యులను చేయాలి అన్నారు.

## జూన్ 3నుండి 19వరకు బడిబాట

(మొదటిపేజీ తరువాయి..)

డ్రాప్ ఔట్స్ లేకుండా ప్రభుత్వ పాఠశాలలో బడి ఇడు పిల్లలని బడిలో చేర్పించుటకు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు తో పాటు సంబంధిత లైన్ అధికారులు ప్రభుత్వ పాఠశాలల అడ్మిషన్లు పెంచేలా ప్రతిపాదనలు తయారు చేసి బడి బాటను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. బడి బాట నిర్దేశించిన ప్రతిపా దనల ననుసరించి సంబంధిత లైన్ డిపార్ట్మెంట్స్ నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు దిశా నిర్దేశం చేసి విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాటలు వేసేలా బడి బాట కార్యక్ర మం లక్ష్యాలను సాధించేందుకు సంబంధిత శాఖల అధి కారులు జిల్లాను విద్యలో ప్రగతి సాధించేందుకు కృషి చేయాలన్నారు. తెలంగాణ సాంస్కృతిక కళకారులు ఈ బడి బాటలో పాల్గొని చదువుకుంటే కలిగే ప్రయోజనాల ను పాటల రూపంలో విద్యార్థులకు అర్థం అయ్యేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీ.ఈ.ఓ నర్మద, డి.డబ్ల్యు.ఓ వరలక్ష్మి, డి.పి.ఓ హరిప్రసాద్, ట్రైబల్ వెల్ఫేర్ డిడి ఎర్రయ్య ,డీఈఓ రామారావు, ఈ.డి.ఎస్.సి కార్పొరేషన్ బాలరాజు, బి.సి సంక్షేమ అధికారి నరసింహస్వామి డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ కళావతి బాయి, మైనారిటీ శాఖ అధికారి శ్రీనివాస్,కార్మిక శాఖ అధికారి రమేష్, కె.జి.బి.వి అధికారి విజయకు మారి, మెప్మా అధికారులు నళిని, అడిషనల్ డిఆర్‌డిఓ జయశ్రీ, మునిసిపల్ డీఈ.ఉపేందర్ పాల్గొన్నారు.



## కనుచూపు లేని వారికి దేవుడయ్యాడు

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్, మే 30:

చూపు లేని వారికి ఉచితంగా ఆపరేషన్లు, కంటి శాస్త్ర చికిత్సలు చేసి వారి పాలిట దేవుడయ్యాడని అచ్చంపేట నియోజకవర్గ ప్రజలు హర్షిస్తున్నారు. అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో అనూష ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ మరియు శంకర నేత్రాలయం చెన్నై వారి ఆధ్వర్యంలో ఈ సంవత్సరం ఫిబ్రవరి నెలలో కంటి శాస్త్ర చికిత్స కార్యక్రమం ఉచితంగా నిర్వహించ డం జరిగింది. ఈ శాసనం చికిత్సలు 185 మంది కంటి ఆపరేషన్లు విజయవంతంగా చేయడం జరిగింది. అందులో 150 మంది కి పర్మెంటు కంటి అద్దాలను గురువారం మాచారం గ్రామంలో అనూష ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ అధినేత జలంధర్ రెడ్డి ఆయన సతీమ ణి శశికళ చేతుల మీదుగా ఉచితంగా అద్దాలను పంపి ణీ చేయడం జరిగింది. ఇలాంటి సేవా కార్యక్రమాలు మాచారం గ్రామంలో ఎన్నో చేస్తూ ఆ ప్రాంత ప్రజలతో మమేకం అవుతూ ఇలాంటి మనసున్న మహారాజు గ్రా మానికి ఒక్కరు ఉంటే చాలని పలువురు కొనియా డుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పెద్దిరాజు, సింగల్ విండో డైరెక్టర్ జగన్, గ్రామ పెద్దలు కొర్రె రేనయ్య, గ్రామ పెద్దలు రామాంజనేయులు, నాగేశ్వరరావు శ్రీనివాసులు రమేష్, సురేష్ లతోపాటు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కడుకుంట్లలో తీరిన మంచినీటి సమస్య

(మొదటిపేజీ తరువాయి..)

వర్షాలు సరిగా కురవకపోవడం తో పాటు ఎండలు అధికంగా ఉండడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి గ్రామంలో తాగునీటి సమస్య ఏర్పడిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే మెగా రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన గురువారం బోరు మోటారు పంపించడంతో ఒకటి హై స్కూల్ వెనకాల రెండవది పోచమ్మ గుడి వెనకాల వేయడంతో రెండింటిలో పుష్కలంగా నీరు వచ్చిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అడిగిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మేఘారెడ్డికి కడుకుంట్ల గ్రామం తరపున తనతోపాటు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు.

## బోధిధర్మ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ పండిట్ శ్రీనివాస్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన బీసీ సంఘ నాయకులు

మిర్యాలగూడ, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 30:

గురువారం నాడు మిర్యాలగూడ పట్టణం చింతపల్లి లో బోధిధర్మ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ పండిట్ శ్రీనివాస్ వైద్యశాలను సందర్శించి వారి సేవలను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీ.సీ సంఘ నాయకులు చేగొండి మురళీ యాదవ్, బీ.సీ సంక్షేమ సంఘం జిల్లా మహిళా కార్యదర్శి బంటు కవిత, ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు జిల్లా అధ్యక్షుడు అంజయ్య, జానపాటి శ్రీనివాస్, మిర్యాలగూడ డివిజన్ యాదవ సంఘం గౌరవ సలహాలు కె.పి రాజు తదితరులు పాల్గొన్నారు.





# నాగసానిపల్లిలో సంపూర్ణ రామాయణం

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

శ్రీరంగాపూర్ మండలం నాగసానిపల్లిలో సంపూర్ణ రామాయణం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు సంపూర్ణ రామాయణ పాత్రధారులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్ గురువారం శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఈశ్వరయ్య శ్రీనివాసులు వెంకటయ్య బాలరాజు ఆనంద్ రాములు సొప్పరి రమేష్ తాటిపాముల వెంకటయ్య బాలరాజు పాల్గొన్నారు.

# డాక్టర్ కోట రాంబాబుకి నామినేటెడ్ పోస్టుల లిస్టులో ప్రాధాన్యత కల్పించాలి: మేకల రమేష్

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్, ఎర్రుపాలెం మే 30:**



తెలంగాణ ప్రభుత్వం ప్రకటించనున్న రెండవ నామినేటెడ్ పోస్టుల లిస్టులో కాంగ్రెస్ జిల్లా నాయకులు మరియు, మధిర నియోజకవర్గం లో అత్యధిక ప్రజాదరణ, కలిగిన నాయకులు కోటా రాంబాబుకి ప్రాధాన్యత,కల్పించాలని కాంగ్రెస్ మండల నాయకులు మేకల రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 2 ఎస్సీ నియోజకవర్గాలు ఉండగా ఆ రెండిటిలో మాకు ప్రాధాన్యత లేదని కాబట్టి నామినేటర్ పోస్టుల్లో రాంబాబుకి అవకాశం కల్పించాలని, పెద్దలు, బట్టి విక్రమార్క, పొంగులేని శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు,చొరవ తీసుకొని, కోట రాంబాబుకి నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పిస్తారని ఆశిస్తున్నామని రమేష్ అన్నారు.

# మధిర క్రాస్‌రోడ్ వద్ద బియ్యం లోడ్‌తో వెళ్తున్న డీసీఎం పల్టీ

**బోనకల్లు ప్రతినిధి మాగి ముఖేష్, (నేటి ఫోకస్ న్యూస్)-మే 30:**

సూర్యాపేట నుంచి మధిర పట్టణంలోని ప్రముఖ షాప్‌లకు రీ సైకిలింగ్ చేసిన పిడిఎస్ బియ్యాన్ని డీసీఎం ద్వారా తరలిస్తున్న వాహనం అతి వేగంతో వెళ్లడంతో అదుపు తప్పి పల్టీ కొట్టింది.ఈ బియ్యం లోడ్ పీడీఎస్ రైస్‌ను రీ సైక్లింగ్ చేసి తరలిస్తున్నట్లు పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. మండల రెవెన్యూ,సివిల్ సప్లై అధికారుల స్పందన బియ్యం లోడ్ పడ్డ ఘటన స్థలానికి చేరుకున్న అధికారులు. బియ్యాన్ని పరిశీలించిన తహశీల్దార్ పిడిఎస్ బియ్యం రీసైక్లింగ్ చేసి తరలిస్తున్నట్లు అనుమానం వ్యక్తం చేస్తూ,పరిశీలన నిమిత్తం బియ్యాన్ని మధిర సివిల్ సప్లై గౌడన్ కు తరలింపు.








# అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మరమ్మతులు త్వరగా పూర్తిచేయాలి

◆ **కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్**

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో భాగంగా ప్రభుత్వ బడుల్లో చేపట్టిన మరమ్మత్తు పనులు పాఠశాలల పునః ప్రారంభంలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. గురువారం పెబ్బేరు మండల పరిధిలో గుమ్మడం, యాపర్ల, చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు, చిన్న మారురు, వెల్టూర్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల పనుల్ని వేగంగా పూర్తి చేయాలని సూచించారు. పనుల నిర్వహణలో ఎక్కడా అలసత్వానికి తావివ్వకూడదని తెలిపారు. తాగునీటి వసతి, వంట గది, మరుగుదొడ్లు సహా అన్ని పక్కాగా ఉండేలా మరమ్మతులకు చర్యలు తీసుకోవాలన్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా యాపర్లలో రైతులతో మాట్లాడిన కలెక్టర్ ఎరువులు, విత్తనాల విషయంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కారం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. యాపర్ల, కొప్పునూరు గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్ని సందర్శించిన కలెక్టర్ రికార్డులను పరిశీలించారు. గుడ్లు, పాలు తదితర సామాగ్రి నిల్వలను పరిశీలించారు. పంచాయతి రాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ మల్లయ్య, పెబ్బేరు తహసీల్దార్ లక్ష్మి, చిన్నంబావి తహసీల్దార్ ఇక్బాల్, ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, ఇంజనీరింగ్ అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# అయ్యప్ప ఆలయంలో రుద్ర సహిత చండీ హోమము

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

లోక కళ్యాణార్థమై వీరశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో వేద ప్రమాణంగా 54 హోమం గుండాలతో రుద్ర సహిత చండీ హోమంతో పాటు వైదిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు నగేష్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం పూజా కార్యక్రమాల ఏర్పాట్లను పర్యవేక్షించి ఆహ్వాన పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని వీరశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం ఆవరణలో జూన్ 1,2, 3,తేదీలలో రుద్ర హోమము, చండీ హోమము, పార్వతీ పరమేశ్వరుల కళ్యాణము, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి హోమము, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణముతో పాటు సర్ప సూక్త హోమాలు, అశ్లేష భలి, నాగ బలి నిర్వహించ నున్నట్లు తెలిపారు. పూజ కార్యక్రమాలు కొడగండ్ల రాధా మనోహర్ శర్మ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి ఆలయంలో నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. దుర్గమ్మ విశేష అనుగ్రహం పొందాలంటే అమ్మవారికి ప్రీతికరమైన చండీ హోమం చాలా ముఖ్యమైనదని, ఈ హోమాన్ని భక్తితో నిర్వహించిన ట్లయితే అనుగ్రహం కచ్చితంగా పొందుతారని వారు తెలిపారు. ఈ నేపథ్యంలో వనపర్తి ప్రజలు పరిసర గ్రామాల ప్రజలు భక్తులు,ఈ పూజలలో,హోమాలలో, పాల్గొని దేవతల అనుగ్రహం ఆశీర్వాదం పొందాలని కోరారు. భక్తులు, దంపతులు సాంప్రదాయ దుస్తులు ధరించిలని అవసరమైన పూజా ద్రవ్యాలు అందించబడతాయని తెలిపారు.

# సదాశివపేటలో తెలంగాణ రాష్ట్ర అచల మహాసభలు

**ఉమ్మడి మెదక్ జిల్లా, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి)-బామిని రఘుపతి:**

బుధవారం నాడు మొదలైన మహాసభలు నిర్భయానంద చందంపేట్ బసవరాజు ఆధ్వర్యంలో మూడు రోజులుగా కొనసాగడం జరుగుతున్నాయని ఈ సందర్భంగా రెండవ రోజైన గురువారం నాడు తెలంగాణ రాష్ట్ర అచల మహాసభకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తి అనేది అన్ని విధాలుగా సర్వరోగ నివారిణి అని చెప్పవచ్చు అన్నారు. భక్తి మార్గంలో నడుచుకున్నట్లయితే ఇటువంటి కార్యాన్ని అయినా సాధించవచ్చు అన్నారు. మనసుకు ప్రశాంతత మరియు ఈ రోజులలో మానవుడు ఎన్నో విధాలుగా టెన్షన్లకు గురవుతూ విలవిలాడిపోతున్నారు. భక్తి మార్గంలో ఉన్నట్లయితే ఎటువంటి సమస్యనైనా తేలికగా తీసుకోవడం జరుగుతుందన్నారు. భక్తి మార్గంలో ఉన్నట్లయితే ఎదుటివారికి సహాయం చేయడమే తప్ప హానీ చేయడం తెలియదన్నారు. ఈ మహాసభలకు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కర్ణాటక వివిధ రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో వటపత్ర సాయి, మద్దికుంట రాజు, హౌసలి రాజేష్, హౌసలి రమేష్, సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

